W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

26-11-2025





## పటేల్ స్ఫూర్తిని విస్మరించారు

దేశాన్ని ఏకం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన 'యూనిటీ ఆఫ్ మార్చ్' (ఐక్యతా పరుగు) కార్యక్రమానికి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు మొహం చాటేయడం వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

03




# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం

- ఇది మహిళల, రైతుల పక్షపాతి, ప్రజా ప్రభుత్వం
- స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ
- సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి
- ఇందిరా మహిళా శక్తి చీరలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డ్వాక్రా మహిళలు, గ్రామ దీపికలు

10

సత్తుపల్లి, మహా

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని సత్తుపల్లి నియోజ కవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు.మంగళవారం సత్తుపల్లి పట్టణం ఎంఆర్ గార్డెన్స్‌లో జరిగిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నది.



11

## పల్లెల్లో మోగిన ఎన్నికల నగారా

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదలైన సందడి
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో పోలింగ్
- మూడు విడతల ముచ్చట.. ఒక్కరోజులోనే తీర్పు!
- పంచాయతీ పోరులో మహిళా శక్తిదే హవా!
- యంత్రాంగం సిద్ధం.. వ్యూహాలకు పదును



02

## ఇసుక ర్యాంపుల్లో వివాదాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇసుక ర్యాంపులు వివాదా రహితంగా సాగడం దాదాపు అసాధ్యమై పోయింది. ర్యాంపులు తెచ్చిన తలనొప్పులు గ్రామాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి.

FOLLOW: @ANNTELUGU
26-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



ఇరు వర్గాల సొసైటీ సభ్యులు తోసుకుంటున్న దృశ్యం

## ఇసుక ర్యాంపుల్లో వివాదాలు

మణుగూరు, మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇసుక ర్యాంపులు వివాదా రహితంగా సాగడం దాదాపు అసాధ్యమైపోయింది. ర్యాంపులు తెచ్చిన తలనొప్పులు గ్రామాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. మంగళవారం మరో తాజా వివాదం అన్నారం ర్యాంపు వద్ద వెలుగు చూసింది. గత మూడు సంవత్సరాలుగా ఒక్క సొసైటీ సభ్యులే పనులు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్న మరో సొసైటీ సభ్యులు. పనుల నిర్వహణలో ఇంకో సొసైటీ సభ్యులకు కూడా భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సభ్యులు రహదారికి అడ్డంగా బైఠాయించడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ర్యాంపు వివాదం పరిష్కారం అయ్యేవరకు లారీలు ర్యాంపు మీద నడవనివ్వబోమంటూ ర్యాంపుకు వెళ్లే రోడ్డుపైనే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో రెండు సొసైటీలకు చెందిన మహిళ సభ్యుల మధ్య తోపులాట జరిగింది. దీంతో అన్నారం ఇసుక ర్యాంపు పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. సొసైటీ మహిళా సభ్యుల ఆందోళనలతో లారీల రాకపోకలు నిలిచి పోయాయి, ర్యాంపు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఇసుక ర్యాంపు కార్యకలాపాల నేపథ్యంలో రహదారి విషయంలో చెలరేగిన గొడవలు, నమోదైన పోలీస్ కేసులు ఇంకా చల్లబడకముందే మళ్లీ ఇదే తరహా ఉద్రిక్తతలు మారుమోగుతున్నాయి. రహదారిపై ఇసుక లారీల ఆగడాలకు సంబంధించి నెలకొన్న వివాదంలో ఇసుకరాపు నిర్వాహకులు సింగరేణి కార్మికుడి పై దాడి చేసిన సంఘటన, నకిలీ వే బిల్లులతో ఇసుక లారీలు పట్టుబడిన సంఘటనపై జరిగిన విచారణలు, సొసైటీ సభ్యుడిపై ఓ ఇసుక కాంట్రాక్టర్ తనయుడు దాడి చేసిన ఘటన లు లాంటివి మరవకముందే అన్నారం ఇసుక సొసైటీకి సంబంధించి వివాదం తెరపైకి రావడం గమనార్హం. అక్రమ ఇసుక రవాణా, అదనపు వసూళ్లు, ఓవర్‌లోడింగ్ పేరుతో పలు ఆరోపణలు వినిపిస్తుండగా, జీరో ఇసుక దందా కూడా జోరందుకుందన్న వార్తలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటీవల ఎటువంటి బిల్లులు లేకుండా నడుస్తున్న వాహనాలు పట్టుబడిన ఘటనలు ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి. మణుగూరు మండలంలోని ఇసుక ర్యాంపులు రోజు ఏదో ఒక వివాదం, గొడవ, బైఠాయింపు, ఆరోపణలతో అధికారులు, పోలీసుల తలల్లో చెమటలు పట్టిస్తున్నాయి. సొసైటీలు, కాంట్రాక్టర్ల మధ్య పంచాయతీలు, ర్యాంపు నిర్వాహకులు ఏదో ఒక పేరుతో అక్రమ వసూళ్లు.., గొడవలు, రోడ్డు అడ్డంకులు వెరసి మొత్తంగా మణుగూరులో ఇసుక ర్యాంపులు రేవెన్యూ, టీజీఎండీసీ శాఖలను కూడా ఇబ్బందుల్లో పడేస్తున్నాయి. దీంతోపాటు ఇసుకరాంపుల వలన నెలకొంటున్న వివాదాలు పోలీసులకు తలనొప్పిగా మారాయి. ఓవైపు లా అండ్ ఆర్డర్ సమస్యతో సతమతమవుతున్న పోలీస్ యంత్రాంగానికి ఇసుక ర్యాంపుల వివాదాలు చిక్కువేయడమే సమస్యల చుట్టుకుంటున్నాయి.

## తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం మహాదానం

మహా, ఖమ్మం రూరల్: ఖమ్మం రూరల్ మండలంలోని సంగమేశ్వర స్వామి ఆలయంలో శ్రీ ధర్మశాస్త్ర మణికంఠ బృందం ఇరుముడి కార్యక్రమానికి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అన్నదానం అన్ని దానాల కంటే మిన్న అన్నారు. మణికంఠ స్వాములతో శ్రీధర్మశాస్త్ర శబరిమలై ప్రయాణమైన భక్తులను సాగనంపారు. మందికి దాదాపు 1200 మందికి అన్నదానం ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ కాం గ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి మద్ది వీరారెడ్డి తోట వీరభద్రం సింగిరెడ్డి బోసిరెడ్డి షాబాద్ మాధవరెడ్డి గురు స్వామి యుగంధర్ భూక్య శివ స్వామి పాల్గొన్నారు..



## మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో బస్‌షెల్టర్‌కు స్థల నిర్ధారణ



మణుగూరు, మహా : మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఏళ్ల తరబడి ప్రజల డిమాండ్‌గా ఉన్న బస్ షెల్టర్ ఏర్పాటుకు ఎట్టకేలకు మంగళవారం శ్రీకారం చుట్టారు. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అంబేద్కర్ సెంటర్లో బస్ షెల్టర్ ఏర్పాటుకు మున్సిపాలిటీ అధికారులు స్థల సేకరణకు సిద్ధమయ్యారు. ప్రయాణికుల సౌకర్యం కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రతినిధులు స్థలాన్ని పరిశీలించి ఖరారు చేశారు. మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు షైనీ, మడకం మధు, సిబ్బందితో కలిసి సిఐ నాగబాబు, ప్రెస్ క్లబ్ సభ్యులు పూజారి చందు, పిండిగా, వెంకట్, విజయ్, ప్రవీణ్, స్థానిక వ్యాపారస్తులు, ఎమ్మార్పీఎస్ నాయకుడు హుస్సేన్ లు స్థల సేకరణలో పాల్గొన్నారు. బస్ షెల్టర్ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ పూర్తయ్యిందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ప్రయాణికులకు మణుగూరులో ప్రధాన రహదారి వద్ద సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, అంబేద్కర్ సెంటర్‌లో బస్ షెల్టర్ ఏర్పాటు చర్యలు ప్రజల్లో సంతృప్తి నింపుతోంది. త్వరలో పనులు ప్రారంభం కానున్నట్లు మున్సిపాలిటీ వర్గాలు తెలిపాయి.

## 19 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి



ఖమ్మం, మహా: పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన 19 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందించారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపించారు. అందులో నలుగురు మహబూబాబాద్ జిల్లా,14 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, ఒకరిని ఇతర విభాగానికి కేటాయిస్తు బదిలీ చేశారు.

## వైరా రైతులకు తీపి కబురు



వైరా, మహా: వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శుభవార్త వినిపించారు. ఇకపై రైతులు రెండు పంటలు పండించుకునేలా చర్యలు తీసుకున్నామని, రబీ సాగు కోసం డిసెంబర్ మొదటి వారంలోనే నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖా అధికారులు, అఖిలపక్ష నాయకులు, రైతులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, వైరా ఆయకట్టు రైతుల సంక్షేమం కోసం ఇటీవల రూ. 100 కోట్లు వెచ్చించి సీతారామ ప్రాజెక్ట్ నుంచి రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేశామని గుర్తుచేశారు. ఈ చర్యతో రిజర్వాయర్ ఎప్పుడూ నిండుకుండలా ఉంటుందని, తద్వారా రైతులకు సాగునీటి కొరత లేకుండా పుష్కలంగా నీరు అందుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## సాగర్ రెండవ జోన్ సాగునీటి ప్రణాళిక ప్రకటించాలి



మ్మం, మహా: సాగర్ రెండవ జోన్ లో అధికారులు సాగునీటి ప్రణాళిక ప్రకటించాలనీ సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జున సాగర్ రెండో జోన్ పరిధిలోని ఖమ్మంజిల్లా ఆయకట్టు నీటి ప్రణాళిక ప్రకటించకపోవడంతో రైతుల్లో అయోమయం నెలకొందన్నారు. ఇప్పటికే వానాకాలం పంట కోతలు పూర్తికావొస్తున్నాయన్నీ ,,,యాసంగిపంట సాగు కు గాను అధికారులు నీటివిడుదలపై స్ప ష్టత ఇస్తే అందుకు అనుగుణంగా రైతులు నార్లు పోసుకుంటారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో సాగర్ రెండోజోన్ ఆయకట్టులో సుమారు 2.55 లక్షల ఎకరాల్లో యాసంగి సాగుచేస్తుంటారు.



# పటేల్ స్ఫూర్తిని విస్మరించారు

## ఓటు బ్యాంకు రాజకీయాలకు 'సలాం' కొట్టారు!

- యూనిటీ ఆఫ్ మార్చ్"కు కాంగ్రెస్ మంత్రుల డుమ్మా
- జాతీయ సమైక్యతపై చిన్నచూపా?
- ఫ్యూచర్ సిటీ" పేరుతో రియల్ దందా..
- బీసీల గొంతు కోస్తున్న ప్రభుత్వం.. రిజర్వేషన్లలో శాస్త్రీయత ఏది?
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి.

**ఖమ్మం,మహా:** దేశాన్ని ఏకం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన 'యూనిటీ ఆఫ్ మార్చ్' (ఐక్యతా పరుగు) కార్యక్రమానికి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు మొహం చాటేయడం వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఖమ్మం బిజెపి జిల్లా కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక పార్టీ కార్యక్రమం కాదని, దేశవ్యాప్తంగా పార్టీలక తీతంగా జరుగుతున్న జాతీయ కార్యక్రమమని గుర్తుచేశారు. "జిల్లాలో మంత్రులు, అధికార యంత్రాంగం ఉండి కూడా యూనిటీ ఆఫ్ మార్చ్‌కు రాకపోవడం ఆశ్చర్యాన్ని, ఆవేదనను కలిగిస్తోంది. మజ్లిస్ పార్టీకి భయపడి, ఓటు



బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ నేతలు పటేల్ గొప్పతనాన్ని గుర్తించడం లేదు," అని పొంగులేటి విమర్శించారు. దేశవ్యాప్తంగా వందేమాతరం గీతాన్ని గౌరవిస్తుంటే, తెలంగాణలో మాత్రం మజ్లిస్ మెప్పు కోసం దానిని పక్కన పెడుతున్నారని పరోక్షంగా చురకలు అంటించారు. రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) వేళ.. రాజ్యాంగ నిర్మాతలను, దేశ సమైక్యతా మూర్తులను విస్మరించడం కాంగ్రెస్ అహంకారానికి నిదర్శనమన్నారు. తనకు ప్రొటోకాల్ ఇవ్వకపోయినా ఫర్వాలేదు కానీ, జాతీయ కార్యక్రమాలను అవమానించడం తగదని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు ఇవి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వర్లు, మందడపు సుబ్బారావు, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్, సుదర్శన్ మిశ్రా, నున్న రవికుమార్, సైదేశ్వరరావు, వీరెల్లి రాజేష్, నెల్లూరి బెనర్జీ, సురేందర్ రెడ్డి, వీరంరాజు, రజినీ రెడ్డి, దొడ్డా అరుణ, మనీ, తదితరులు పాల్గొన్నారు.

### ఫ్యూచర్ సిటీ వెనుక భూముల కుంభకోణం?

రాష్ట్రంలో పాలనను గాలికొదిలేసి, "ఫ్యూచర్ సిటీ" వంటి ఆకర్షణీయమైన పేర్లతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని పొంగులేటి సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పరిధిలోని వేలాది ఎకరాల పారిశ్రామిక భూములను.. "పబ్లిక్ యుటిలిటీ" పేరుతో 'ల్యాండ్ యూజ్' మార్చడానికి తెరవెనుక భారీ స్కెచ్ వేశారని ఆరోపించారు. "అసలు ఈ భూముల మార్పిడి ఎవరి కోసం? దీని వెనుక ఉన్న పెద్దలు ఎవరు? ప్రభుత్వం వెంటనే దీనిపై 'శ్వేతపత్రం' విడుదల చేయాలి," అని డిమాండ్ చేశారు. ప్రజా ఆస్తిని కాపాడేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అల్టిమేటం జారీ చేశారు.

### అప్పుల ఊబిలో తెలంగాణ

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ పొంగులేటి కాంగ్రెస్ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. నెలకు వచ్చే రూ. 18,000 కోట్ల ఆదాయంలో.. రూ. 13,000 కోట్లు కేవలం పాత అప్పుల వడ్డీలు, కిస్తీలు కట్టడానికే పోతున్నాయని గణాంకాలతో వివరించారు. ఉద్యోగుల జీతాలకు కూడా నిధులు లేని పరిస్థితి నెలకొందని, ఏడాదిలోనే రూ. 3 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని రూ. 10 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

### స్థానిక సంస్థల్లో బీసీలకు తీరని ద్రోహం

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ప్రభుత్వం ద్రోహం చేస్తోందని మండిపడ్డారు. బీసీ జనాభా ఎక్కువగా ఉన్న చోట్ల కూడా ఒక్క సర్పంచ్ స్థానం కేటాయించకపోవడం దారుణమన్నారు. ఎలాంటి శాస్త్రీయత లేకుండా, హడావిడిగా ఎన్నికలకు వెళ్తూ బీసీల గొంతు కోస్తున్నారని విమర్శించారు.

### రైతు గోస - ప్రచార ఆర్భాటం

రైల్వే స్టేషన్ల సుందరీకరణ (అమృత్ భారత్), ఎరువుల సబ్సిడీ వంటివి కేంద్ర నిధులతో జరుగుతుంటే.. స్థానిక కాంగ్రెస్ నేతలు తామే చేసినట్లు స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో మాత్రం రైతు రుణమాఫీ పూర్తి కాలేదని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని, ధాన్యం కొనుగోళ్లలో బోనస్ ఊసే లేదని ఆరోపించారు.



FOLLOW: @ANNTELUGU
26-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఆధునిక ఆలూ సాగు పద్ధతులపై శాస్త్రవేత్తల విశదీకరణ

## ఊటీ ఆలూ పరిశోధనా కేంద్రం సందర్శించిన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**అశ్వారావుపేట, నవంబర్ 25, మహా :** అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలకు చెందిన మూడో సంవత్సరం 102 మంది విద్యార్థులు విద్యా యాత్ర మూడో రోజులో భాగంగా ఊటీ లోని భారత వ్యవసాయ పరిశోధన మండలి-కేంద్రీయ ఆలూ పరిశోధన సంస్థను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ప్రవిన్ ఎస్. పటెడ్ విద్యార్థులకు ఆలూ పరిశోధనా కేంద్ర చరిత్ర, అభివృద్ధి, ఇప్పటివరకు సాధించిన విజయాలు, కేంద్రంలో జరుగుతున్న పరిశోధనా కార్యక్రమాలపై వివరించారు. ఆలూ పంటలో ఉష్ణాన్ని తట్టుకునే రకాలు, వ్యాధి నిరోధక రకాలు, రైతులకు ప్రయోజనకరంగా ఉన్న సీడ్ ప్లాట్ విధానం, టిస్యూ కల్చర్ ఆలూ తయారీ తరగతులపై స్పష్టంగా




అవగాహన కల్పించారు. టిస్యూ కల్చర్ శిక్షణ పొందిన యువత ఇక్కడి నుంచే స్వయం ఉపాధి అవకాశాలు విజయవంతంగా పొందుతున్నారని చెప్పారు. దేశంలో ఆలూ జాతీయ ఉత్పాదకత ఒక హెక్టారుకు 25 టన్నులు, గుజరాత్‌లో ఒక హెక్టారుకు 30 టన్నులు ఉందని వెల్లడించారు. తరువాత విద్యార్థులు ఆలూ మ్యూజియం ను సందర్శించారు. ఆలూ సాగు పద్ధతులు, రైతులు పాటించాల్సిన యాజమాన్య విధానాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు. ఈ విద్యా యాత్రను డాక్టర్ కె. శిరీష, డాక్టర్ టీ. శ్రవణ్ కుమార్, డాక్టర్ డి. శ్రావంతి, డాక్టర్ ఏ. శ్రీజన్ పర్యవేక్షించారు.



## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు

**మధిర,మహా:** మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు.

## బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

### రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భద్రాద్రి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలం చూపించాలని ఇందుకు గులాబీ దళం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మంగళవారం భద్రాద్రి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను ఉద్దేశపూర్వకంగానే మోసం చేశారని ఇంకా చేస్తూనే ఉన్నారని వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. బీసీలకిచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో రేవంత్ రెడ్డి నటిస్తున్నారని న్యాయం చేసే ఆలోచన ఆయనకు ఏ మాత్రం లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ దక్కాలంటే అది బీఆర్ఎస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుతోనే సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో బీసీలకు సముచిత గౌరవం దక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని విధాలా అన్యాయానికి గురవుతున్నామని వివరించారు. రేవంత్ మంత్రివర్గంలో మున్నూరు కాపు, యాదవ, లంబాడలకు స్థానం దక్కకపోవడం విచారకరమన్నారు. బీఆర్ఎస్ పలుమార్లు డిమాండ్ చేయడం వల్ల ముదిరాజ్, ముస్లింలను కేబినెట్ లోకి తీసుకోవడం జరిగిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలను గెల్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, గ్రామాలలో రాజకీయంగా పట్టు సాధించేందుకు ఇవి దోహదపడ్తాయన్నారు. ఇందుకోసం మొదట భారీ బహిరంగసభను ఏర్పాటు చేసి బీసీల ఐక్యత, సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. అదే క్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమం మాదిరిగా బీసీల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## మండల కేంద్రాలకు చేరిన బ్యాలెట్ బాక్సు

**నేలకొండపల్లి, నవంబర్ 25 మహా:** స్థానిక సంస్థల ఎన్నికల నేపధ్యంలో ముందస్తు గా బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేశారు. జిల్లా కేంద్రం నుంచి మండలం లోని కొత్తకొత్తూరు కేంద్రం కు మంగళవారం చేరాయి. మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 300 వార్డులకు గాను 360 బాక్స్ లను జిల్లా కేంద్రం నుంచి కొత్తకొత్తూరు లోని డ్రిస్టిబ్యూషన్ మరియు రిస్పెషన్ కేంద్రంలో భద్రపరిచారు. వీటిని నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం. యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ నేతృత్వంలో బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. ఎన్నికల కు సంబంధించిన బాక్సు ఈ కేంద్రం నుంచి తీసుకెళ్లి తిరిగి కౌంటింగ్ పూర్తి కాగానే ఇదే కేంద్రం లో సంబంధిత రిటర్నింగ్. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అప్పచెప్పాల్సి ఉంది. అందుకు తగిన - ఏర్పాట్లు ను పరిశీలించారు.



# యువశక్తే భారతీయ ఆత్మ!

## ప్రపంచం మనవైపే చూస్తోంది

- యువతే దేశ గతిని మార్చే శక్తి
- బిజెపి జాతీయ నాయకులు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి
- ఖమ్మంలో ఉత్సాహంగా 'యూనిటీ రన్'
- సర్దార్ పటేల్ 150వ జయంతి వేళ ఖమ్మంలో భారీ ర్యాలీ
- మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం
- యూనిటీ రన్‌లో యువత సామూహిక ప్రతిజ్ఞ









**ఖమ్మం, మహా:** ప్రపంచ పటంలో భారతదేశం అంటే కేవలం భౌగోళిక సరిహద్దులు కలిగిన దేశం మాత్రమే కాదు, అది ఉప్పొంగుతున్న యువశక్తికి ప్రతీక అని, మనది అలుపెరుగని 'యువ భారత్' అని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఉద్ఘాటించారు. ప్రపంచంలో మరే దేశానికి లేని విధంగా అత్యధిక యువ జనాభా కలిగిన ఘనత మన సొంతమని, ఈ యువశక్తిని సద్వినియోగం చేసుకుంటే విశ్వగురువుగా భారత్ అవతరించడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు." భారత ఉక్కుమనిషి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏక్ భారత్-ఆత్మనిర్భర్ భారత్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఖమ్మంలో 'యూనిటీ రన్' (ఐక్యతా పరుగు)ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో కలిసి సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి, పచ్చజెండా ఊపి ఈ భారీ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ సమైక్యత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషిని కొనియాడారు. నేటి యువత పటేల్ స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా క్రీడా మైదానాల్లోనూ తమ సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై భారతీయ జెండాను రెపరెపలాడించేలా మన యువత ఎదగాలని, క్రీడల్లో రాణించే వారికి తన వంతు సహాయ సహకారాలు, ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని, పోటీతత్వాన్ని పెంచుతాయని తెలిపారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని సూచించారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్ష అనే మూడు ఆయుధాలతో ముందుకు సాగితే మనిషి సాధించలేనిది ఏదీ లేదని ఉద్బోధించారు. క్రీడల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం సర్దార్ పటేల్ స్టేడియం నుండి ప్రారంభమైన ఈ 'యూనిటీ రన్' ఖమ్మం నగర పురవీధుల గుండా అట్టహాసంగా సాగింది. దాదాపు వెయ్యి మందికి పైగా పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ వాలంటీర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలు చేబూని ఉత్సాహంగా కదిలారు. బాలబాలికలు భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ చేసిన దేశభక్తి గీతాలాపనలు, నృత్యాలు చూపరులలో దేశభక్తిని రగిలించాయి. ర్యాలీ ఇల్లందు క్రాస్ రోడ్, జడ్పీ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుంది. అక్కడ అందరూ కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. చివరగా పెవిలియన్ గ్రౌండ్ వరకు చేరుకున్న ప్రదర్శన ఒక అర్థవంతమైన ముగింపుకు వేదికైంది. సమాజానికి పెనుముప్పుగా మారుతున్న గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుతామని విద్యార్థులు, నాయకులు ప్రతినబూనారు. ఖమ్మం జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, సునీల్ రెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్లు నాయుడు రాఘవరావు, రవి రాథోడ్, సైదేశ్వర రావు, సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు అతిథులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

# విద్యార్థులకు వరం..

## ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ

- యూనివర్సిటీ ఏర్పాటుతో రాష్ట్రంలోనే నియోజకవర్గానికి అరుదైన గౌరవం దక్కింది
- డిసెంబర్ 2న సీఎం చేతులమీదుగా యూనివర్సిటీ ప్రారంభం
- నియోజకవర్గం విద్యా, ఉపాధిరంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తుంది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రారంభం కానున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర పరిశోధనలో కీలక ముందడుగాని ఇది భద్రాద్రి జిల్లాకు దక్కిన అరుదైన గౌరవమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా త్వరలో ప్రారంభం కానున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రాంగణాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. భవన సముదాయాలు, తరగతి గదులు, పరిశోధనాశాలలు, ప్రొఫెసర్ల కార్యాలయాలు, క్రీడా మైదానాలు కూనంనేని పరిశీలించారు. పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీర్లకు, అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కూనంనేని మీడియాతో మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం మన నియోజకవర్గానికి దక్కిన అపురూపమైన గౌరవమని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి యూనివర్సిటీ ఏర్పాటు కృషికి గర్వపడుతున్నానని స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక విద్యా సంస్థ మాత్రమే కాదని భవిష్యత్తు తరాలకు జ్ఞానాన్ని, సరికొత్త పరిశోధనలను అందించే శక్తి కేంద్రమని పేర్కొన్నారు. భూ విజ్ఞాన శాస్త్రంలో ప్రపంచ స్థాయి మేధావులను మన యూనివర్సిటీ అందిస్తుందని ఈ యూనివర్సిటీ కొత్తగూడెం నియోజకవర్గం పేరును ప్రపంచ పటంలో నిలబెడుతుందని కూనంనేని ఉద్ఘాటించారు. ఎర్త్ సైన్సెస్ కోర్సులతో మన యువతకు బొగ్గు, ఖనిజ, ఇంధన రంగాల్లో అపారమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. కూనంనేని వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, మున్సిపల్ కమిషనర్ సుజాత, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

## డ్వాక్రా మహిళలకు వడ్డీ చెక్కు పంపిణీ



**దమ్మపేట, మహా :** అశ్వారావుపేట నియోజకవర్గ పరిదిలోని దమ్మపేట మండలం ,పట్వారిగూడెం గ్రామంలో డ్వాక్రా మహిళలకు వడ్డీ చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వాలంబనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు వ్యాపారాలు, ఉపాధి రంగాల్లో ముందుకు రావడానికి ఈ వడ్డీలేని రుణాలు గొప్ప తోడ్పాటును అందిస్తాయని పేర్కొన్నారు. మహిళలు చిన్న వ్యాపారాలు, పశు పోషణ, హస్తకళలు, సూక్ష్మ పరిశ్రమల వంటి రంగాల్లో ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని అన్నారు. "ప్రతి ఇంటి అభివృద్ధి మహిళ చేతుల్లోనే ఉంది. మహిళలు బలపడితే గ్రామాలు బలపడతాయి, రాష్ట్రం బలపడుతుంది" అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. నియోజకవర్గంలో 60కి పైగా సర్పంచ్ స్థానాలను మహిళలకు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ మహిళా శక్తీకరణకు నిదర్శనం అన్నారు. స్థానిక పాలనలో మహిళల పాత్ర పెరిగితే గ్రామాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని, గ్రామ అభివృద్ధి–మహిళా అభివృద్ధి ఒకే దారిలో నడవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల, రైతుల, మహిళల కోసం పని చేస్తుంది. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి కార్యక్రమం అమలు అవుతోంది" అని వివరించారు.

కార్యక్రమంలో గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలు తమకు అందుతున్న వడ్డీలేని రుణాల ద్వారా చిన్న వ్యాపారాలను విస్తరించే దిశగా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై సంతోషం వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక బలోపేతానికి ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయంటూ పలువురు అభిప్రాయపడ్డారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, దమ్మపేట మండలం అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు తహశీల్దార్ వాణి ,యం.పి.డి.వో రవీంద్రారెడ్డి ,స్వయం సహాయక సంఘాల మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , మార్కెట్ యార్డు చైర్మన్ వాసం రాణి ,ఆత్మకమిటి చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఈ రామారావుకు ఏడీగా పదోన్నతి

**నేలకొండపల్లి,మహా:** స్థానిక విద్యుత్ శాఖ ఏఈ గా పని చేస్తున్న కె.రామారావు కు పదోన్నతి లభించింది. ఇల్లందు ఏడీ (ఆపరేషన్) గా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు మంగళవారం నేలకొండపల్లి ఏఈ నుంచి రిలీవ్ అయ్యారు. నేలకొండపల్లి ఏఈగా మండల ప్రజలతో ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందారు. జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ చూపి ఉత్తమ అధికారిగా అవార్డు ను అందుకున్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర ను వేసుకున్నారు. పదోన్నతి పై బదిలీ వెళ్తున్న రామారావు ను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



మహా పత్రిక
ANN తెలుగు




# బీసీలపై రాజకీయ వివక్షత దుర్మార్గం

**ఖమ్మం, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు హామీ ఇచ్చారన్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున జీవో నెంబర్ 46 ప్రకారం బీసీలకు 22 శాతం అమలు అమలు చేయకుండా 11.7 శాతం అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తూ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. జీవో 46 ప్రకారం బీసీలకు 22శాతం రిజర్వేషన్ ను అమలు చేయకుండా 11.7శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దారుణం అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు బీసీ రిజర్వేషన్లపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో సగానికి పైగా ఉన్న బీసీలకు ఒక్క రిజర్వేషన్ కూడా ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ బిసి రిజర్వేషన్లపై పునర్ ఆలోచన చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీలకు 22 శాతం అమలయ్యేంతవరకు న్యాయపోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి జేఏసీ నాయకులు, పిట్టల నాగేశ్వరరావు, కూరాకుల నాగభూషణం, పెరుగు వెంకటరమణ యాదవ్, కొలిచెలం గీత, చల్ల హనుమంతు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలి

**నేలకొండపల్లి, మహా:** ఎన్నికల ఏర్పాట్లు ను జిల్లా లో శర వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్. పి.శ్రీజ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పై అధికారుల తో మంగళవారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, సౌకర్యాలు తదితర అంశాల పై సమీక్షించారు. పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.... స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు ను పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఓటర్ల కు ఎలాంటి అసౌకర్యం . కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.పోలింగ్ కేంద్రాలకు పంపించే వాహనాలను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది ఎన్నికలకు అప్రమతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ. మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు



# కష్టజీవుల జీవితాలతో చెలగాటం

- కష్టజీవుల జీవితాలతో కేంద్రం చెలగాటం
- నాలుగు లేబర్‌కోడ్‌ల అమలుతో శ్రామికవర్గంపై దాడి
- కార్మిక ప్రజా సంఘాలు చేపట్టిన నిరసనలకు సిపిఎం సంపూర్ణ మద్దతు
- సామినేని రామారావు హత్యకు కారణమైన దోషులపై చర్యలు తీసుకోవడంలో పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం
- విలేఖరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కష్టజీవుల జీవితాలతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆడుకుంటుందని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌ల అమలు కోసం కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేయడం శ్రామికవర్గంపై దాడి అని దీన్ని రాష్ట్రాలు కచ్చితంగా అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేయడం అప్రజాస్వామికమని హక్కులనూ కాలరాయడ మేనని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక మంచికంటి భవన్లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యాలకు పూర్తి అనుకూలంగా లేబర్‌కోడ్‌లు తెచ్చి అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తూ కేంద్రం తెచ్చిన నోటిఫికేషన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

### ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులపై దాడి

ఎన్‌కౌంటర్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మావోయిస్టులను కాల్చి చంపుతోందని, ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజన ప్రజానీకంపై యుద్ధం చేస్తోందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలు అడవి, సహజ వనరులు, ఖనిజాల పై కన్నేశాయని, వాటికోసం మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల పేరుతో గిరిజనులను తరిమేసి, అడవులను కార్పొరేట్లకు అప్పగించడం కోసం కేంద్రం చేస్తున్న కుట్రల్లో భాగమే మావోయిస్టుల హత్యలని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లన్నీ బూటకమని, వేర్వేరు చోట్ల తలదాచుకున్న వారందరినీ పట్టుకెళ్లి కాల్చి చంపుతున్నారని తెలిపారు. తేమ శాతం పేరుతో పత్తి పంట కొనుగోలు చేయకుండా ఆంక్షలు పెడుతున్నారని అన్నారు. ఏడు క్వింటాలు మాత్రమే కొంటానని మొదట చెప్పినపుడు రైతాంగం వ్యతిరేకించడంతో పన్నెండు క్వింటాలు కొంటామని అధికారులు చెప్పారని కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రం కొనట్లేదని ఆరోపించారు. తేమతో సంబంధం లేకుండా మొత్తం పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కే.బ్రహ్మచారి, లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని ప్రకటనలు వస్తున్నాయని ఈసారి జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఈ జిల్లా అభివృద్ధికి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య కోరారు. జిల్లాలో ఎర్త్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి ఈ జిల్లా సాగునీటి వనరుకు ప్రధాన ప్రాజెక్టు అయినటువంటి సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేసి జిల్లాకు నీరు అందించే కృషి చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలని అందుకు ముఖ్యమంత్రి పర్యటన ఈ జిల్లాకు ఉపయోగపడాలని ఆయన సూచించారు. జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడానికి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం సిపిఎం బృందానికి కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వడ్డీలేని రుణాలతో మహిళా సాధికారతకు చేయూత

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం మహిళా సాధికారతకు చేయూత అందించడమేనని, మహిళల కోసం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్బులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో చుంచుపల్లి, పాల్వంచ, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాల గ్రామీణ పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీలేని రుణాల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ వడ్డీలేని రుణాలు మహిళల ఆర్థికాభివృద్ధికి, వ్యాపార విస్తరణకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ నిధులను పొదుపు సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని వ్యాపారాల్లో రాణించి మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం తనవంతు కృషి చేస్తోందని ఈ కృషి మరింత మెరుగుపర్చి స్త్రీ శక్తిని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సహకార సంఘ



అధ్యక్షులు మండే హనుమంతరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, అదనపు డిఆర్ డిఏ నీలేష్, చుంచుపల్లి ఎంపీడీఓ సుభాషిణి, డ్వాక్రా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

# బీసీల నిరసన ర్యాలీ

## 42 శాతం రిజర్వేషనివ్వాలని డిమాండ్.. బీసీ జేఏసీ హెచ్చరిక




**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరులో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. 46 జీఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.., 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహా నిరసన ర్యాలీని రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి బుర్ర సోమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి, అదే కోటాతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు హితవు పలికారు. లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు. గౌరవ అధ్యక్షులు జి.వి, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు, మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి పోదిల వీరబాబు,మహిళా అధ్యక్షురాలు శెట్టి కవిత,మండల ప్రధాన కార్యదర్శి రమాదేవి, ప్రచార కమిటీ చైర్మన్ నరసమ్మ, సలహాదారు రోహిణి యాదవ్ తో పాటు చంద్రమౌళి, శిరీష, గుర్రం శ్రీను, మధు, బుర్ర సదానందం గౌడ్ పాల్గొన్నారు.



## పంట అవశేషాలు తగలబెట్టొద్దు

**నేలకొండపల్లి, మహా:** పంట అవశేషాలను తగలబెట్టొద్దని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మంగళవారం పంట అవశేషాలను తగలబెడుతున్న రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...భూమిలో మేలు చేసే సూక్ష్మ క్రిములు లక్షల సంఖ్యలో ఉంటాయని పేర్కొన్నారు. వాటి వలన భూమిలో సేంద్రియ పదార్ధం ఏర్పడుతుందని అన్నారు. పంట అవశేషాలు తగలబెట్టినట్లుయితే సూక్ష్మజీవులు చనిపోతాయని అన్నారు. దీని వలన భూమి సారం కోల్పోతుందని అన్నారు. రైతులు రోటావేటర్ ద్వారా అవశేషాలను కలియదున్ని నీరు పెట్టాలని అన్నారు. అనంతరం సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే అవశేషాలు మురిగి ఎరువు తయారు అవుతుందని అన్నారు. కావునా రైతులు తగలబెట్టకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీరణాధికారి అరవింద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని అంగన్వాడీ టీచర్ ఆత్మహత్య

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండలం సారపాకలోని కోయ గూడెంలో ఉరేసుకుని అంగన్వాడీ టీచర్ ఆ త్మహత్య చేసుకున్న విషాద ఘటన చోటు చే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకా రం...బూర్గంపాడు మండల పరిదిలోని కోయ గూడెం గ్రామానికి చెందిన బింగి కృష్ణవేణి(42) అనే మహిళ అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తోంది. భర్త ఆటో డ్రైవర్ నడుపుకుం టూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇరువురు కుమారులు ఉన్నారు. వీరికి ఇటీవల అప్పులు కావడంతో తరచుగా భార్యభర్తల మధ్య గొడవ లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అప్పుల బా ధతో మనస్థాపం చెందిన ఆమె సోమవారం రా త్రి సమయంలో ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహ త్యకు పాల్పడింది. ఇంటికి చేరుకున్న భర్త గమ నించి స్థానికులు ద్వారా ఆసుప త్రికి తరలిం చగా మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.



## ఓటిపి చెప్పారంటే మీ అకౌంట్ ఖాళీ

**పినపాక, మహా:** గుర్తు తెలియని నెంబర్లతో వచ్చే ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్లు, వాట్సాప్, ఇన్స్టాగ్రాం, ఫేస్బుక్లాంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు, ఏపీకే ఫైల్స్ను నమ్మొద్దని.. పోలీసులు విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు.మంగళవారం మండల పరిధి ఏడుల్లా బయ్యారం క్రాస్ రోడ్డు లో ప్రజలకు ఏడుల్లా బయ్యారం పోలీస్ లు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులకు( సైబర్ నేరగాళ్లు) మీ ఓటీపీ చెప్పారంటే ఎకౌంటు ఖాళీ అవుతుందని సూచించారు . ఎవరికి కూడా ఓటీపీ చెప్పొద్దని వారు వివరించారు.అత్యాశతో కొందరు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి మోసపోతున్నారు. ఆగంతకులు రోజుకో రకంగా అమాయకుల బలహీనతలే ఆసరాగా మభ్యపెడుతూ అందినకాడికి దోచుకుంటున్నారు. చరవాణికి వచ్చే ఏపీకే ఫైల్స్ను టచ్ చేస్తే చాలు చరవాణి హ్యాక్ కావడం, మన ఖాతాను నేరగాళ్లు లూటీ చేయడం జరిగిపోతోంది అని పోలీసులు తెలిపారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పోలీసులు సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ కృష్ణవేణి మృతి



**బూర్గంపహాడ్ మహా:** సారపాక కు చెందినఅంగన్ వాడి టీచర్ కృష్ణ వేణి అకాల మృతి సిఐటియుకు, వారి కుటుం బానికి తీరని లోటు అని సిఐటియు జిల్లా ప్ర ధాన కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు. కృష్ణ వేణి మృతదేహానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పూలదండ వేసి సిఐటి యు జెండా భౌతికకాయం పై కప్పి నివాళుల ర్పించారు. అకాల మరణం వల్ల తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి సానుభూ తిని తెలియజేస్తూ కృష్ణవేణికి సంతాపం వ్యక్తం చేశారు.



# గిరిజన పాఠశాలలో నీటి ఎద్దడి

**జూలూరుపాడు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలోని గంగారం తండా గ్రామంలోని జీవీవికే (గిరిజన విద్యా వికాస కేంద్రం) పాఠశాలలో గత ఆరు నెలలగా స్కూలు బోరు చెడిపోయి మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం పాఠశాల ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ స్కూలు ఆవరణంలో ఉన్న మోటారు చెడిపోయి నీరు లేక వంటకు, బాత్రూం అవసరాలకు మేము, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ విషయంపై అనేకసార్లు ఉన్నత అధికారులకు సమాచారం అందించిన ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు మా పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే పాఠశాల మోటార్ మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించాలని ఆమె కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద 2 లక్షల 70 వేల రూపాయలు పాఠశాలకు మంజూరు కాగా, గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నామ మంత్రగానే పనులు ముగించి బిల్లులు పొంది చేతులు దులుపుకొని పాఠశాలకు అన్యాయం చేశారంటూ గ్రామస్తుల నుండి విమర్శలు వెల్లి వెతుతున్నాయి. గ్రామంలో అధికార పార్టీ మండల నాయకులు ఉండి కూడా నెలల తరబడి చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించకపోవడం బాధాకరమని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.





# రైతులకు మేలు చేసేలా చట్టాన్ని రూపొందించాలి

## రైతులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల

**మణుగూరు, మహా :** కేంద్ర ప్రభుత్వం దాదాపు 60 సంవత్సరాల తర్వాత తీసుకురానున్న నూతన విత్తన చట్టం రైతులకు మేలు చేసేదిగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మణుగూరు రైతు వేదిక లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో ఆయన మాట్లాడారు. విత్తన కర్మాగారాలు మార్కెటింగ్ ఏజెన్సీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వ అనుమతులు పొందిన తర్వాతనే విత్తనాల విక్రయం ప్రారంభించాలని అన్నారు. నూతన విత్తన చట్టం ముసాయిదాఎ2025పై తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల నుంచి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన చట్టం ముసాయిదాపై డిసెంబర్ నెల 11వ తేదీ వరకు రైతులందరి నుంచి అభిప్రాయాలు సేకరించి రైతులకు లాభదాయకంగా ఉండే ప్రతిపాదనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ చట్టంలో నకిలీ విత్తనాలను అరికట్టడం, విత్తనాల దిగుమతి సరళీకృతం చేయడం, ఈ చట్టం ఉల్లంఘనకు పాల్పడితే చట్టారీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టంలో విత్తనాలు, నర్సరీ మొక్కలకు సంబంధించిన పలు అంశాలను పేర్కొంటూ రైతులకు అన్యాయం జరిగితే సంబంధిత వ్యక్తులను బాధ్యులను చేసే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి పలు అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, ఏవో రాహుల్ రెడ్డి, ఏఈఓ లక్ష్మణరావు, రైతులు కూచిపూడి బాబు, బత్తుల శ్రీనివాసరావు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీల జోక్యం లేకుండా పేదలకు ఇండ్లు ఇవ్వాలి

- నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ డిమాండ్
- తహశీల్దారికి వినతి పత్రం





**జూలూరుపాడు, మహా:** ఇందిరమ్మ కమిటీల రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని, ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాప్రందా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయం సూపర్ అటెండెంట్ రవి కి సమర్పించారు. అదే విధంగా నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి బానోతు ధర్మ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇస్తామని నమ్మించి, ఇందిరమ్మ కమిటీల పేరుతో అనర్హులను ఎంపిక చేస్తూ, పథకాన్ని అబాసు పాలు చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. గూడుపుఠాణి ఎంపికలపై గ్రామాలలో ప్రభుత్వ పాలన పై జనం ఇసుగు చెందుతున్నారని తెలిపారు. ఇలాగే కొనసాగితే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజా పాలన రసీదు ఆధారంగా అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ కమిటీల జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని ఎడల మండలంలో పేదలను సమీకరించి రాజకీయాల కతీతంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పారుపల్లి బాబురావు, జి బాలకోటి, కంగల వెంకటమ్మ, పద్మావతి, కల్తీ శేఖర్, శివకుమార్, రంజిత్ కుమార్, కృష్ణవేణి, అనసూయ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. రఘునాథపాలెం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఖమ్మం నియోజక వర్గం సంబంధించి 996 మహిళా సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

## కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం తప్పనిసరి



**ఖమ్మం, మహా:** కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే కుటుంబ నియంత్రణ లో పురుషుల భాగస్వామ్యం ఎంతో కీలకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు స్పష్టం చేశారు. అపోహలు వీడి, సులభమైన, సురక్షితమైన వ్యాసెక్టమి పద్ధతిని ఆచరించడం ద్వారా భార్యాభర్తలిద్దరూ బాధ్యతను సమంగా పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కార్యాలయపు మొదటి అంతస్తులోని కాన్ఫరెన్స్ హాల్‌లో 'వ్యాసెక్టమి అవగాహన – శస్త్ర చికిత్సల పక్షోత్సవం'పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో నవంబర్ 21 నుండి డిసెంబర్ 4 వరకు పక్షం రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి డీఎంహెచ్ఓ డా. డి. రామారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

## మనిషి పేదవాడే.. గుణం ధనవంతుడు



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన యువకుడు నేటి తరానికి మాదిరిగా నిలుస్తున్న సమాజసేవకుడు శనగ మల్లేష్ (బిటెక్ ఎలక్ట్రికల్ )తన పేరు చెబితే అందరికీ సుపరిచితుడే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తన గుణం శత్రువుని సైతం ప్రేమించగల మంచి మనసున్న వ్యక్తి నిరుపేద కుటుంబంలో పుట్టిన తను పేదరికం ఆర్థిక ఇబ్బందులు అన్ని అనుభవించిన తను తనవంతుగా అనేకులకు ఉపయోగపడాలని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ విలేఖరి వృత్తిలో కొనసాగుతూ మంచి ఆర్టికల్స్,యువత గురించి ప్రస్తుత సమాజంలో జరుతున్న విధి విధానాలు గురించి రాస్తూ సమాజానికి చక్కని సందేహాన్ని ఇస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెలియజేస్తూ అందరి ఆదరణ పొందుతూ సమాజంలో ముందుకు వెళుతున్న సెనగ మల్లేష్ 2018 లో మొదటి కరోనా సమయంలో వచ్చిన సందర్భంలో ఏ రోజు పనిచేస్తే ఆరోజు పూటగడిసే వారి గురించి ఆలోచించి 125 కుటుంబాలకు నిత్యవసర వస్తువులను సుమారు 45 వేల రూపాయల సరుకులను కేజీ బియ్యం కేజీ కందిపప్పు కేజీ ఆయిల్ ప్యాకెట్ కేజీ గోధుమపిండి తనతో పాటు చదువుకున్న స్నేహితుల సహకారంతో 45 వేల రూపాయల సరుకులను వారికి అందజేయడం జరిగింది. ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతుంటే ఎంతో మందికి తనకున్న దాంట్లో వారికి సహాయం చేసి వారికి చేయూత,నేస్తం ట్రస్టుల ద్వారా సహాయం చేపించారు చేయూత ట్రస్ట్ లో ఒక సభ్యుడుగా కొనసాగుతూ అనేకులకు సహకారిగా ఉంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ వస్తున్నాడు సహాయము చేయాలంటే డబ్బుంటే సరిపోదు మంచి మనసు ఉండాలని మన మల్లేష్ ను చూసి నేర్చుకోవచ్చు ఎవరికైనా సహాయం చేయాలంటే తన దగ్గర లేకపోయినా తన నమ్ముకొని వచ్చిన వారిని వేరే వాళ్ళ దగ్గరికి వెళ్లి సహాయం చేపించే మంచి గుణము కలిగిన వ్యక్తి తన ఉంటున్న కాలనీ లో కూడా అందరి చేత లేబర్ ఇన్సూరెన్స్ కట్టించి,25 మందికి ఉచిత గ్యాస్ కలెక్షన్స్ ఇప్పించారు.

# సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

## పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఆర్ఓలకు శిక్షణ

**కారేపల్లి, మహా:** స్థానిక సంస్థల ఎన్నిక లను సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులు సంసిద్ధులు కావాలని సింగరేణి ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు. కారేపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనింగ్ రాజేష్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికలను సమర్థంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు కీలకపాత్ర అని తెలిపారు. రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులు సహకరిస్తుంటారనీ మండలంలో 13 క్లస్టర్లకు గాను 13 మంది రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల ప్రక్రియ,41 గ్రామపంచాయతీలకు 41 మంది సహాయ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారన్నారు.ఎన్నికల అధికారులకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం నిర్ణయిందని చెప్పారు. సింగరేణి మండలంలో 45,411 మంది ఓటర్లు ఉండగా 356 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మూడవ విడుతలో మండలంలో ఎన్నికలు ఉండవచ్చని నోటిఫికేషన్ విడుదలైన తర్వాత సమగ్ర వివరాలతో కూడిన సామగ్రిని రిటర్నింగ్ అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రమేష్, ఎంతో దుగ్గిరాల జయరాజ్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, సూపరింటెండెంట్ రమేష్ పాల్గొన్నారు.



# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం





**సత్తుపల్లి, మహా:** మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మంగళవారం సత్తుపల్లి పట్టణం ఎం ఆర్ గార్డెన్స్ లో జరిగిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నది. ఇందుకు గాను మంగళవారం ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగావడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులు గా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాల లో అవకాశాలు కల్పిస్తున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు,రూ. 500 గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు. మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాం గులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించి రూ.4 కోట్ల 67లక్షల 35వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి ఏ ఎం సీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏ ఎం సీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి,సత్తుపల్లి నియోజకవర్గం ఐదు మండలాల తహశీల్దార్ ఎంపీడీఓ లు, ఏపీఎం, మండల సమాఖ్యలు, గ్రామ దీపికలు, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..





## సేంద్రియ సాగు దిశగా అజోల్లా వినియోగం



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో గుట్టమల్లారం గ్రామంలో అజోల్లా వినియోగంపై అవగాహన, ప్రయోగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏడిఏ బి తాతారావు, సహాయ వ్యవసాయ సంచాలకులు, కె లక్ష్మణరావు, వ్యవసాయ విస్తరణ అధికారి పాల్గొన్నారు. రైతు బానోతు కోటేశ్వరరావు వరి పొలంలో అజోల్లాను విడవడం జరిగింది. అజోల్లా వాతావరణ నైట్రోజన్‌ను గ్రహించే ప్రత్యేక జీవ మొక్క. దీని వినియోగంతో వరి సాగులో నైట్రోజన్ ఎరువుల వినియోగం 25–30 శాతం వరకు తగ్గుతుందని అధికారులు తెలిపారు. పొలంలో అజోల్లా పరుచుకోవడంతో కలుపు మొక్కల పెరుగుదల తగ్గి, వరి దిగుబడి 10–15 శాతం పెరుగుతుందని వివరించారు. మట్టిలో జీవపదార్థం పెరగడంతో పర్యావరణానికి కూడా ఇది శ్రేయస్కరం అని తెలిపారు. అలాగే అజోల్లా పశువులకు అధిక ప్రోటీన్ కలిగిన పచ్చి ఆహారమై పాల ఉత్పత్తి, ఫ్యాట్, ఎస్ఎన్ఎఫ్ శాతాలను పెంచుతుందని చెప్పారు. గడ్డి కొరత సమయంలో ఇది రైతులకు మంచి ప్రత్యామ్నాయం అవుతుందని వివరించారు.

## పాపకొల్లులో ఎఫ్‌సిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి



**జూలూరుపాడు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో ఎఫ్ సి ఐ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య మంగళవారం స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ధాన్యం కొనుగోలు కేంద్రం లేకపోవడం వలన ఈ ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక్కడ ఎఫ్సిఐ కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే పాపకొల్లు పంచాయతీతో పాటు, కొత్తూరు, బోజ్యతండా, అన్నారపాడు, గుండ్లరేవు తదితర గ్రామాల రైతులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. కావున అధికారులు తక్షణమే స్పందించి కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలసి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల పుల్లయ్య, భూక్య అమృ, అప్పికట్ల ప్రసాద్, ఊడలు సుధా తదితరులు పాల్గొన్నారు.

## దళారీ వ్యవస్థ నిర్మూలనే లక్ష్యం

**అశ్వాపురం, మహా:** రైతుల నుంచి ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడే దళారీ వ్యవస్థ నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అశ్వాపురం మండలంలోని నెల్లిపాక పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొండికుంటలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆయన వడ్ల నాణ్యతను పరిశీలించి, రైతులతో మాట్లాడి పంట దిగుబడిపై ఆరా తీశారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో 'రైతు భరోసా'ను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ, ఈ రబీ సీజన్‌లో పినపాక నియోజకవర్గం లో అన్ని పీఏసీఎస్ కేంద్రాల పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసినప్పుడు తూకంలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వంని తెలిపారు ..





# పల్లెల్లో మోగిన ఎన్నికల నగారా

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదలైన సందడి
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో పోలింగ్
- మూడు విడతల ముచ్చట.. ఒక్కరోజులోనే తీర్పు!
- పంచాయతీ పోరులో మహిళా శక్తిదే హవా!
- యంత్రాంగం సిద్ధం.. వ్యూహాలకు పదును

**ఖమ్మం బ్యూరో, మహా:** తెలంగాణ పల్లెసీమల్లో మరోసారి ప్రజాస్వామ్య పండుగకు తెరలేచింది. చలికాలపు చల్లని గాలుల మధ్య రాజకీయ వేడిని రగిలిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ప్రకటన వెలువడిన మరుక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో, అధికార యంత్రాంగం అప్రమత్తం కాగా, రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. డిసెంబర్ నెలలో మూడు దశల్లో జరగనున్న ఈ ఎన్నికలు కేవలం నాయకుల భవిష్యత్తునే కాకుండా, రాబోయే ఐదేళ్లలో గ్రామీణ అభివృద్ధి దిశను కూడా నిర్దేశించనున్నాయి.

## మూడు దశల ముచ్చట.. వినూత్నంగా పోలింగ్ ప్రక్రియ

ఈసారి ఎన్నికల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు రచించారు. డిసెంబర్ 11న మొదటి దశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ పోలింగ్ జరగనుంది. ఈ మూడు దశల కోసం నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 27, డిసెంబర్ 3 , డిసెంబర్ 6 తేదీల్లో విడతలవారీగా ప్రారంభం కానుంది. గ్రామీణ ఓటర్ల సౌకర్యార్థం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ సమయాన్ని నిర్ణయించారు. అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. పోలింగ్ ముగిసిన గంటల వ్యవధిలోనే, అంటే అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ చేపట్టి, సాయంత్రానికల్లా ఫలితాలను ప్రకటించనున్నారు. దీంతో గెలుపు గుర్రాలు ఎవరో తేల్చుకోవడానికి రోజుల తరబడి వేచిచూడాల్సిన ఉత్కంఠకు తెరపడనుంది.

## ఓటర్ల తీర్పులో మహిళా శక్తే నిర్ణయాత్మకం

ఉమ్మడి ఖమ్మం జిల్లా గణాంకాలను లోతుగా పరిశీలిస్తే, ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లే 'కింగ్ మేకర్లు'గా.. కాదు కాదు 'క్వీన్ మేకర్లు'గా మారబోతున్నారని స్పష్టమవుతోంది. రెండు జిల్లాల్లోనూ పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య భారీగా ఉండటం గమనార్హం. ఖమ్మం జిల్లాలో మొత్తం 8,02,691 మంది ఓటర్లు ఉండగా, వారిలో పురుషుల కంటే 26,182 మంది మహిళలు అధికంగా ఉన్నారు. ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విషయానికి వస్తే, 6,69,048 మంది ఓటర్లలో పురుషుల కంటే 18,934 మంది మహిళలు ఎక్కువగా ఉన్నారు. లింగ నిష్పత్తిలో ఈ సానుకూల మార్పు, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. అభ్యర్థుల గెలుపోటములను శాసించే శక్తి తమ చేతుల్లోనే ఉందని మహిళా లోకం నిరూపించుకోనుంది.

## రిజర్వేషన్ల రణరంగం.. సగభాగం వారికే

కేవలం ఓటు వేయడమే కాదు, పాలనా పగ్గాలు చేపట్టడంలోనూ మహిళలకు పెద్దపీట లభించింది. ఖమ్మం జిల్లాలోని 571 గ్రామ పంచాయతీలకు గానూ ఏకంగా 260 సర్పంచ్ స్థానాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 471 పంచాయతీలకు గానూ 230 సర్పంచ్ స్థానాలు మహిళలకు రిజర్వ్ అయ్యాయి. వార్డు సభ్యుల స్థానాల్లోనూ సింహభాగం మహిళలకే దక్కాయి. ఖమ్మం జిల్లాలో 2,252 వార్డులు, భద్రాద్రి జిల్లాలో 1,885 వార్డులు మహిళలకు కేటాయించడంతో పల్లె పాలనలో వారి ముద్ర స్పష్టంగా కనిపించనుంది. ఆసక్తికరమైన రాజకీయ పరిణామం ఏంటంటే.. కేవలం మహిళలకు రిజర్వ్ అయిన స్థానాల్లోనే కాకుండా, జనరల్ స్థానాల్లోనూ మహిళలను బరిలోకి దించేందుకు రాజకీయ పార్టీలు ఉత్సాహం చూపుతున్నాయి.

## ఇల్లెందులో గిరిజన పవనం

ఈ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు మండలం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇక్కడ ఏ మండలానికీ లేని విధంగా, మొత్తం 29 గ్రామ పంచాయతీలు ఎస్టీ (షెడ్యూల్డ్ తెగ) వర్గానికి రిజర్వ్ కావడం విశేషం. అందులోనూ 15 స్థానాలు గిరిజన మహిళలకు, 14 స్థానాలు ఎస్టీ జనరల్ కు కేటాయించడంతో, ఇల్లెందు ఏజెన్సీలో గిరిజన నాయకత్వం మరోసారి తమ సత్తా చాటనుంది. ఇదిలా ఉండగా, ఖమ్మం జిల్లా సర్పంచ్ స్థానాల్లో ఎస్టీ, ఎస్సీ, బీసీ మహిళలకు కేటాయించిన సీట్ల సంఖ్య సామాజిక న్యాయానికి అద్దం పడుతోంది.

## మొదటి విడత ఏర్పాట్లు

ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి విడతలో ఏడు మండలాలను ఎంపిక చేశారు. ఈ విడతలో మొత్తం 192 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనుండగా, ఇందుకోసం 1,740 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. తొలి విడతలో రఘునాథపాలెం మండలంలో అత్యధికంగా 37 గ్రామ పంచాయతీలు ఉండగా, అక్కడ 308 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎర్రుపాలెం మండలంలో 31 పంచాయతీలకు 284 కేంద్రాలు, కొనిజర్ల మండలంలో 27 పంచాయతీలకు 254 కేంద్రాలు, మధిరలో 27 పంచాయతీలకు 236 కేంద్రాలు కేటాయించారు. అలాగే చింతకాని, వైరా , బోనకల్ మండలాల్లోనూ పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.



# అభివృద్ధి యాత్రలో కొత్త అడుగు

## మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పరిధిలోని గుట్ట మల్లారం గ్రామం హనుమాన్ ఫంక్షన్ హాల్లో పినపాక నియోజకవర్గంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మొత్తం రూ. 2.66 కోట్ల విలువ గల చెక్కులను 2,945 మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల జీవన ప్రమాణాల మెరుగుదల, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థిరత్వం బలోపేతం లక్ష్యంగా ఈ రుణాలు అందజేయబడుతున్నాయని తెలిపారు. మహిళా గ్రూపులు బలపడితే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని, పినపాక అభివృద్ధికి దిశ ఇదేనని పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు మహిళలకు నిజమైన ఆర్థిక భరోసా అందిస్తున్నాయని, కుటుంబాలకు కొత్త ఆశలు, అవకాశాలు అందజేస్తున్నాయన్నారు. రుణాలు అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ సహకారం తమ పురోగతికి దోహదపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా అధికారిని విద్య చందన, మండల ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరావు, పీఆర్ డిఏ బాబు, సిపిపిఓ విజయలక్ష్మి, ఎంఎంఎస్ మౌనిక, ఏడు మండలాల ఏపిఎంలు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పీరినాకి నవీన్, శివ సైదులు, పినపాక నియోజకవర్గ యువజన అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ సెల్ నాయకులు రహీం పాషా, కాటబోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సామినేని హంతకుల అరెస్టు చేయాలని...

# సీపీఐ(ఎం) ధర్నా...ఉద్రిక్తత

**ఖమ్మం , మహా:** సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, చింతకాని మండలం పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్యా నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద మంగళవారం చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. మూడుగంటలకు పైగా ఈ ధర్నా ఏకబికిన సాగింది. ఈ ధర్నాకు బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు సైతం మద్దతు ప్రకటించాయి. హత్య జరిగి 26 రోజులవుతున్నా హంతకులను పట్టుకోవటంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాకు తరలివచ్చారు. రామారావు స్వగ్రామం పాతర్లపాడు నుంచి గ్రామస్తులు భారీగా హాజరయ్యారు. హంతకులను వెంటనే అరెస్టు చేసి తమ గ్రామ మాజీ సర్పంచ్ రామారావు కుటుంబంతో పాటు తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. అధికారపార్టీకి పోలీసులు గులాంగిరీ చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధ్వజమెత్తారు. సీపీఐ(ఎం) నాయకున్ని హత్యచేస్తే ఆ పార్టీ నాయకులు అడక్కపోతే ఎవరడుగుతారని పోలీసు కమిషనర్ సునీల్‌దత్‌ను ప్రశ్నించారు. ఇదీ ముమ్మాటికీ రాజకీయ హత్య అంటే భయపెట్టే రీతిలో ఖమ్మం సీపీ వ్యవహారం ఉందన్నారు.